# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శనివారం, 18 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 165 పేజీలు 08 వెల : 6/-


## ఆ దేశ ఐటీఈతో

# స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం

- తెలంగాణలో సింగపూర్ తరహా విద్యా విధానం
- పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్
- పట్టా పొందగానే ఉద్యోగం దక్కేలా శిక్షణ
- విద్యా విధానంలో విప్లవాత్మకమన్న సీఎం రేవంత్
- ఐటీఈ ప్రతినిధులతో సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు భేటీ




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాలేజీలో చదువుతుండగానే విద్యార్థికి ఉద్యోగావకాశం సిద్ధంగా ఉండే విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సింగపూర్‌లో ప్రభుత్వ అధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)లో ఈ విధానం అమల్లో ఉందని, దీనిని రాష్ట్రంలోని సాంకేతిక విద్యాసంస్థల్లో అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో తొలుత పూర్తిస్థాయిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు, ఆ తర్వాత ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ లాంటి సాంకేతిక విద్యలో అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగపూర్ ఐటీఈ.. పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి, చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణనిస్తుంది. ‘స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్’ అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం 100 ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ లభిస్తుంది. దీనికితోడు ఐటీఈకి 5వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఇప్పటికే అధ్యయనం చేసింది. అక్కడి విధానాన్ని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించింది.

మిగతా 7లో..

# మొబిలిటీ రంగంలో భారత్‌దే భవిత

## గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ:** చలనశక్తి భవిష్యత్ భారత్‌దే అని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉద్ఘాటించారు. భారత్ ఏడాదిలో కనీ వినీ ఎరగని స్థాయిలో రెండున్నర కోట్ల వాహనాల విక్రయాన్ని నమోదు చేసిందని, కేవలం నాలుగు సంవత్సరాల్లో 36 బిలియన్ అమెరికన్ డాలర్ల మేర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)ని ఆకర్షించిందని ప్రధాని మోడీ వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ‘భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025’ను ప్రారంభించిన అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, చలనశక్తి రంగంలో తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ఎదురుచూస్తున్న ప్రతి మదుపరికి భారత్ విశిష్ట గమ్యస్థానంగా నిలుస్తున్నదని చెప్పారు. దేశ రాజధానిలోని భారత్ మండ పం, యశోభూమిలోని మూడు వేదికలు, ఇండి యా ఎక్స్‌పో సెంటర్‌లోను, గ్రేటర్ నోయిడా మార్ట్‌లోను ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఎక్స్‌పో మోటారు వాహనాలు. విడిభాగాల ఉత్పత్తులు, టెక్నాలజీల వ్యాప్తంగా 100 నూతన ఆవిష్కరణలను చూడనున్నది. దేశంలోని అతిపెద్ద ఆటో ఎక్స్‌పో శుక్రవారం నుంచి ఈ నెల 22 వరకు జరగనున్నది. ఆటోమోటివ్ పరిశ్రమ సృజనాత్మకత, టెక్నాలజీ ఆధారంగా నడుస్తున్నదని చెప్పిన మోడీ భవిష్యత్ తూర్పు దేశాలు, ఆసియా, భారత్‌లకు చెందుతుందని వక్కాణించారు. ‘భారత్‌లో తయారీ’, ‘ప్రపంచం కోసం తయారీ’ అనే మంత్రంతో ముందు కు సాగేలా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పూర్తిగా మద్దతుదారుగా, ప్రోత్సాహించేదిగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పని తీరు ఆధారిత ప్రోత్సాహకం (పిఎల్ఐ) పథకాలు ‘భారత్‌లో తయారీ’ ప్రచారోద్యమానికి కొత్త ఊపు

మిగతా 7లో..

## గుడుంబా స్థావరాలపై

# అధికారుల దాడులు



6లో..

# 6 హామీల్లో అర గ్యారెంటీనే అమలు

- మహిళలకు ఉచిత బస్సు తప్ప మిగతావి తుస్సు
- రేవంత్.. రుణమాఫీపై గ్రామాల్లో తేల్చుకుందామా?
- ఈ నెల 26న రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి
- లేదంటే వెంటాడుతాం.. ఎన్ని కేసులైనా తగ్గం:కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో అర గ్యారెంటీని (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) మాత్రమే అమలు చేసి మిగతావి తుస్సుమనిపించారని.. ఇది రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. “రైతులందరికీ రుణ మాఫీ కాలేదని నిరూపించడానికి మేం సిద్ధం. పూర్తయిందని మీరు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాం. మా ఎమ్మెల్యేలతో పాటు పార్టీ కార్యకర్తలం తా రాజీనామా చేస్తారు. రేవంత్.. మాతో గ్రామాలకు మీరు వస్తారా? మీకు సమయం లేకుంటే మంత్రులనైనా పంపించండి” అని సవాల్ విసిరారు. అమ్మకు అన్నం పెట్టనోడు.. పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా తెలంగాణలోనే పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ ఢిల్లీలో చక్రం తిప్పుతానని అనడం పెద్ద జోక్‌గా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం బీఆర్ఎస్ రైతు దీక్ష కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రైతుకు రూ.15 వేలు చెల్లించాల్సిందే. రైతు కూలీలకు కూడా రూ.12 వేలు ఇవ్వాల్సిందేనని అన్నారు. రైతు భరోసా పథకం కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించడం సరికాదన్నారు. “లోక్‌సభ ఎన్నికలకు ముందు రైతు భరోసా జమ చేసి తర్వాత చేతులెత్తేశారు. వానాకాలం పంట రైతు భరోసా రూ.7500 ఇవ్వలేదు.

మిగతా 7లో..

## సబ్‌ప్లాన్ ప్రకారమే

# నిధులు ఖర్చు చేయాలి

### ప్రతినెలా శాఖల వారీగా వివరాలు ఇవ్వాలి : అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



7లో..

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ

### రూ.11,440 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం : కేంద్రమంత్రి ప్రకటన




న్యూఢిల్లీ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించేందుకు కానీ, సెయిల్‌లో విలీనం చేసేందుకు కానీ కేంద్రం మొగ్గు చూపలేదు. కేవలం ప్యాకేజీ పేరుతో మాత్రమే రూ.11,440 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడింది. అయితే, రూ.11,440 కోట్ల ప్యాకేజీలోరూ. 10,300 కోట్లు పెట్టుబడిలో భాగంగా పెడతారు. మిగిలిన రూ. 1,140 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ లోన్‌లో ప్రాధాన్యత వాటా మూలధనంగా మార్చారు. ఈ ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాదనీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడమంటే సొంత గనులు కేటాయించడమో లేక సెయిల్‌లో విలీనమో చేయాలని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఆందోళన చేస్తోన్నాయి. సొంత గనులు కేటాయించటమో, సెయిల్‌లో విలీనం చేయటమో చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, కేంద్రంలోని మోడీ సర్కారు మాత్రం కేవలం ప్యాకేజీ పేరుతో హడావుడి చేస్తోంది.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,440 కోట్లకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదించినట్టు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి మాట్లాడారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ 2014 వరకు లాభాల్లో నడిచిందని తెలిపారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అప్పు రూ.35 వేల కోట్లు ఉన్నదనీ, బ్యాంకు రుణాలు, వడ్డీ, సరకు సరఫరాకు చెల్లింపులు చేయాల్సి ఉన్నదని తెలిపారు. తొలుత బ్యాంకర్లతో సమీక్షిం చామనీ, ప్లాంట్‌కు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. అందుకు బ్యాంకులు అంగీకరించలేదని వివరించారు. దీంతో, ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ), కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చించాననీ, పీఎంఓతో చర్చల తర్వాత సత్ఫలితాలు రావడం మొదలైందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సహాయ సహకారాలు అందించాలని ప్రధాని నిర్ణయించారని తెలిపారు. పీఎంఓతో చర్చల తరువాత సెప్టెంబర్‌లో రూ.500 కోట్లు విడుదల చేశామనీ, 2024 అక్టోబర్ 9న ఆర్థిక సాయాని కి కేంద్ర ఆర్థికమంత్రి అంగీకరించారని తెలిపారు. ఆర్థిక మంత్రి సూచనలతో ఎస్బీఐ నేతృత్వంలో కమిటీ వేశామనీ, కమిటీ నివేదికపై జీఓఎం చర్చల తర్వాత రూ.11,440 కోట్ల ప్యాకేజీకి నిర్ణయం జరిగిందన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణను మంత్రివర్గం సవాల్‌గా తీసుకుందనీ, మూడు ఫర్నేస్‌లతో 92.3 శాతం ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యమని చెప్పారు. రెండేండ్లలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను అప్పుల్లో నుంచి బయటకు తేవడమే ప్రథమ కర్తవ్యమనీ, పూర్తిస్థాయిలో ప్లాంట్ పునరుద్ధరణ తర్వాత సెయిల్‌లో విలీనంపై ఆలోచిస్తామన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోడీ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎన్నో ఏండ్లుగా నెలకొన్న స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారానికి అడుగులు పడ్డాయని తెలిపారు. ‘విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు’ నినాదాన్ని కేంద్రం కాపాడిందన్నారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. కార్మికుల భద్రతే ధ్యేయంగా కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్లాంట్‌ను మరింత సమర్థంగా నడిపించాలని నిర్ణయించిందన్నా రు. ఇదే విషయాన్ని కేంద్ర రైల్వే, సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా మీడియాకు వెల్లడించారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-01-2025
2

## విద్యుత్ సరఫరాకు అంతరాయం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్ మరమ్మత్తు పనులు శనివారం చేపట్టనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు పట్టణ విద్యుత్వినియోగ దారులు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చనిపోయిన వ్యక్తిని అప్పగించడానికి ఆస్పత్రి యాజమాన్యం డబ్బుల డిమాండ్

- రంగంలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి
- రూపాయి చెల్లించకుండానే మృతదేహాన్ని దగ్గరుండి స్వ గ్రామానికి పంపిన ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో తాడ్వాయి మండలం ఎర్రపాడు గ్రామానికి చెందిన కందాడి మల్లారెడ్డి గురువారం గుండెపోటుతో చనిపోవడం వలన, యశోద హాస్పిటల్ యజమాన్యం చనిపోయిన కందడి మల్లారెడ్డి మృత దేమివ్వడానికి రూ.3 లక్షల 50 వేలు బిల్లు కడితేనే మృత దేహాన్ని ఇస్తామని, మృతదేహాన్ని ఇవ్వకుండా అడ్డుకున్నారు. చచ్చిన శవానికి డబ్బులు ఎలా చెల్లించాలి అంటూ మృతుని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తే? డబ్బులు చెల్లించ కుంటే మృతదేహాన్ని ఇవ్వమంటూ యశోద ఆసుపత్రి వైద్యులు వెల్లడించ డంతో పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించే స్తోమత లేక ఇంటికి పెద్ద దిక్కు అయినా గుండెపోటు చనిపోతే మృతునికి గుండె చికిత్స చేశామని ,తమకు డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఇక డబ్బులు ఇవ్వలేని స్తోమతలో ఉన్న కందడి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి స్పందించారు.రంగంలోకి దిగి యశోద ఆసుపత్రి యాజ మాన్యం పనితీరుపై మండిపడుతూ ఒక్క రూపాయి చెల్లించ కుండానే మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్ప గించారు.మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆసుపత్రిలో దగ్గరుండి మృతదేహాన్ని వాహనంలో ఎక్కించి స్వగ్రామానికి తరలించారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పని తీరుపై పలువురు హర్ష వ్యక్తం చేశారు. తన నియోజక వర్గంలో ఎవరికైనా చిన్న బాధపడ్డ వెంటనే స్పందించి, ఆ బాధలో ఆయన భారం మోస్తూ తన వంతుగా సహాయం చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్న వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి అని పలువురు చర్చించుకుంటున్నారు.

## నేడే బాన్సువాడలో నవోదయ పరీక్ష..

### మూడు కేంద్ర్రాలలో హాజరుకానున్న 641 మంది విద్యార్థిని,విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మూడు కేంద్రాలలో నవోదయ పరీక్షలు శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 216 మంది, జడ్పీహెచ్ఎస్ కొనబాన్సువాడ కేంద్రంలో 209 మంది, జడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ ,సి పి ఎస్ స్కూల్ వెనుక పరీక్ష కేంద్రంలో 216 మంది, కలిపి 641 మంది విద్యార్థిని, విద్యార్థులు నవోదయ పరీక్షకు హాజరు కానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉదయం 10:30 లోపు రిపోర్టింగ్ చేయాలని ,ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట ముప్పై నిమిషాల వరకు నవోదయ పరీక్ష రాయాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మూడు కేంద్రాలలో ముగ్గురు సి ఎస్ లు, ముగ్గురు సీఎల్వోలు బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. నవోదయ పరీక్ష సక్రమంగా జరిగేందుకు అవసరము అన్ని మౌలిక వసతులు ఏర్పాటు అయినట్లు వారి పేర్కొన్నారు. నవోదయ పరీక్ష సజావుగా పూర్తి కావడానికి విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో తమ తమ విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు ఉదయం 10:30 గంటలకు చేర్చే విధంగా సహకరించాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని సీసీడీ ఫంక్షన్ హాల్ లో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా అధ్యక్షతన శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడాపహాడ్ ఉర్సు ఉత్సవాలకు బాన్సువాడ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ శ్రీమతి కవిత కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాల్సింది పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి పై యలమంచిలి శ్రీనివాస్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉమ్మడి వర్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఇకనుండి అయిన నీ పద్ధతి మార్చుకో యలమంచిలి శ్రీనివాస రావు అంటూ హెచ్చరించిన వర్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పోచారం వర్గం కాంగ్రెస్ పార్టీ ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ ని వారి నివాసంలోశుక్రవారం కలిసిన మాజీ శాసన సభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ,ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు,బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్ ,పఠాన్ ఆమ్జద్ ఖాన్ ,నవీన్ రెడ్డి,కలవడం జరిగింది.

## ఇబ్రహీంపేట్ మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

### అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడినటు వంటి మాల మహానాడు, అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు కమిటీకి గ్రామ మాల మహానాడు అధ్యక్షులు మాదరి శివయ్య, జనరల్ సెక్రెటరీ పాశం భూమయ్య, క్యాషియర్ చెట్లూరి చిన్న సాయిలు, ఉపాధ్యక్షులు చెట్లూరు పెద్ద సాయిలు సలహాదారులు బేగరి గంగాధర్ కార్యవర్గ సభ్యులను శుక్రవారం సన్మానం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య ,బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేరె నర్సింలు, కామారెడ్డి జిల్లా అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులుగైని రవి, బాన్సువాడ డివిజన్అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు, బోర్లం గ్రామ మాలమహానాడు అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలు మాట్లాడుతూ తొందరగా అంబేద్కర్ నిర్మాణ పనులను పూర్తి చేసి విగ్రహ విష్కరణ ప్రారంభోత్సవం చేసుకుందామని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో బేగరి మొగులయ్య పోతురాజు జలయ్య గుప్త, సాయిలు,హన్మాండ్లు, బోర్లం మాల సంగం నాయకులు మన్నె నాగభూషణం ,పోతురాజు సాయిలు, గుజ్జరి గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

## మహిళ హత్య

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ గ్రామానికి చెందిన గొరిగే సత్యవ్వ వయసు 55 సంవత్సరాలు గారికి అందాజా 38 సంవత్సరాల క్రితం అల్లాపూర్ గ్రామానికి చెందిన అంజిగొండతో పెళ్లి అయినది ఆమెకు ఒక కూతురు కూడా కలదు అయితే గత 35 సంవత్సరాల క్రితం ఆమెకు ఆమె భర్తకు మధ్య కుటుంబ విషయంలో గొడవలు జరిగి మనస్పర్ధలు వచ్చి ఆమె తన భర్తతో విడిపోయి అప్పటినుండి చిన్న కొడపగల్ గ్రామంలో ఉంటున్నది అయితే సాయంత్రం 6 గంటల సమయంలో సత్యవ్వ అన్న అయినా పాపుగొండ సత్యవ పొద్దున్నుంచి కనిపించడం లేదని ఆమె ఇంటికి వెళ్లి చూడగా సత్యవ్వ ఇంట్లో చనిపోయి ఉంది ఆమె ముక్కునుండి నోటి నుండి రక్తం కారి ఉన్నదని మరియు దుర్వాసన వస్తున్నది అని ఆమె ఒంటిపై ఉన్న బంగారు చెవిపోగులు బంగారు గువ్వ పోగులు బంగారు పూస్తే ఉన్న నల్లపూసల దండ రెడీమేడ్ రెండు ముక్కు పుడకలు కనిపించలేదు అని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సత్యవ్వ ను ఒంటరిగా ఉన్నది చూసి ఆమెను చంపి అట్టి బంగారాభరణాలు ఎత్తుకుపోయి ఉంటారు అని మృతురాలి అన్న అయినా గొరిగే పాపు గొండ ఫిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు వివరించారు.

## ఎస్‌జిటియు బిచ్కుంద 2025 కాలమానిని ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలో శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగాఅట్టహాసంగా ఎస్ జి టి యు 2025 కాలమానిని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్జిటీల ప్రధాన డిమాండ్లైన1. ఎమ్మెల్సీ ఓటు హక్కు...2.సిపిఎస్ రద్దు,3.పిఆర్సి అమలులో స్కూల్ అసిస్టెంట్లు ఎస్ జి టి ల మధ్య గల వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని,4 మిగిలిన పెండింగ్ డి ఎ లు అన్నింటిని విడుదల చేయాలని, 5.317 జీవో బాధిత ఉపాధ్యాయులను వెంటనే వారి సొంత జిల్లాలకు పంపించాలని,6.ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 7 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనన సర్వే నిర్వహించిన ఎస్ జి టీ ల రెమ్యూనరేషన్ని విడుదల చేయాలని తెలపడం జరిగింది.పై డిమాండ్లను ఆలకించిన ఎమ్మెల్యే సానుకూలంగాస్పందించివీలైనంత త్వరగా అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యు రాష్ట్ర కార్యదర్శి విజయ్ పటేల్, కామారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అయ్యాల సంతోష్ ,ఎస్ జి టి యు బిచ్కుంద అధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగీత, వినిత, మండల మహిళాఉపాధ్యక్షురాలు జాదవ్రాంబాయి,శోభ ,మండల ప్రత్యేక సలహాదారు అన్సర్ గౌరీ, అసోసియేట్ అధ్యక్షులు రోటే సంతోష్ ,ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా,జాదవ్ రవి,మండల కోశాధికారి షేక్ నహీం,ఐటీ శాఖ విభాగ నిపుణులుటి .సంగమేశ్వర్ నాగనాథ్, నాయకులు అహ్మద్ షేక్,సంతోష్ రాథోడ్, జుక్కల్ ఎస్ జి టి యు మండల శాఖ బాధ్యులుషేక్సలీం,సంజేయ్,ఆఫ్రోజ,పాల్గొన్నారు.

## న్యాయవాది పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

కామారెడ్డి జిల్లా కోర్టులో కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. వి.ఆర్.ఆర్ వర ప్రసాద్ చేతుల మీదుగా న్యాయవాది పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్ గురువారం ఆవిష్కరించారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులకు అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యదర్శులు భార్గవ్ చంద్ర భూపాల్,యాదగిరి, కోశాధికారి గంగరాజు, న్యాయవాదులు భూషణ్ రెడ్డి, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూర్‌లో రేకుల దొంగ పై చర్యలు శూన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్దూరు మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం ఎవరూ లేని ఇంటి పైనుంచి రేకులు దొంగ పెంచిన వ్యక్తిపై ఎసిపి వరకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమని బాధితుడు పాటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవ్వరూ లేని సమయంలో రేకులతో పాటు పలు సామాన్లు దొంగలించి పోయిన వ్యక్తిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దొంగతనానికి పాల్పడిన వ్యక్తిపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## శుభకార్యానికి హాజరైన బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న మంజీరా నది బ్రిడ్జి కింద జరిగిన బోర్లం గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త దొంతుల నరేష్ - మనుషల పుత్రుడి కేశఖండన శుభకార్యానికి బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బారాస నియోజకవర్గ నాయకుడు, షేక్ జుబేర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బారాస పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు, హాజరయ్యారు.

## వ్యవసాయేతర భూముల సర్వేను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని వ్యవసాయేతర భూముల సర్వేను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వేపై అధికారులతో చర్చించారు. సర్వే పక్కగా నిర్వహించాలని అర్హత కలిగిన వారికి లబ్ధి చేకూరేలా సర్వే చేపట్టాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఏడిఏ రత్నమాల, ఎంపీడీవో సంతోష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,ఎంపీ ఓ సురేందర్ రెడ్డి, ఏఈఓ కవిత సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/18/2025 6:36 AM Page 3





# ఈ నెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**బాల్కొండ, ముప్కాల్, ఆర్మూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ముప్కాల్ మండలం నాగంపేట్, బాల్కొండ మండలం జలాల్పూర్, ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరి శీలించారు. జలాల్పూర్ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పార దర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొన సాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుంచి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. 26న ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు స్రవంతి, రసూల్ బీ, బాల్కొండ ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# అవయవాలు దానం చేయడం అభినందనీయం



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన నడిపోల్ల బాల మల్లయ్య ఇటీవల హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో మరణించారు. అనంతరం అయన అవయవాలు కుటుంబ సభ్యులు దానం చేశారు. మృతుని భార్య కు జీవన్ దాన్ సంస్థ ప్రతినిధి శివ కుమార్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మరణించిన వారి యొక్క అవయవాలు దానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడావచ్చన్నారు.

# సమాచార హక్కుచట్టం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆడిషనల్ ఎస్పీ



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి పట్టణంలోని అడిషనల్ ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో2025 నూతన సంవత్సర కాలమానిని జిల్లా ఆడిషల్ ఎస్పీ బి. చైతన్య రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ నిర్వహిస్తున్న అనేక అవగాహన సదస్సులను మరియు వివిధ చట్టాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకుగాను కామారెడ్డి జిల్లా ప్రతినిధులను ఆమె అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ స.హ చట్ట పరిరక్షణ కమిటీ న్యాయవాది ఎం ఏ సలీం, రాష్ట్ర అధ్యక్షులు ఎం. రాజన్న, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు షబానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు ఇంటింటా సర్వే షురూ సాగు భూముల మీద ఫీల్స్ సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం





పిట్లం మండలంలోని కేంద్రంలోని చిన్న కొడపగల్ గ్రామంలో రేషన్ కార్డ్ సర్వేను మరియు వ్యవసాయ తర భూముల సర్వేను కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు సర్వే వివరాలను అడిగి తెలుసు కున్నారు సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని అన్నారు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల,సర్వే పై అధికారులతో చర్చించారు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు అర్హత లబ్ది చేకూరేలా సర్వే చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్,పంచాయతీ కార్యదర్శి బలరాం, తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు

**పట్టుబడిన 5 గురికి జైలు, 19 మందికి జరిమానా**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందు హాజరుపరచి 19 మందికి రూ.43,500లు జరిమానా విధించారు. ఇందులో నగరంలోని గాజులు పేటకు చెందిన గేనే సునీల్ అనే వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష వేయించారు. ఎల్లమ్మ గుట్టకు చెందిన కాదాసి వినోద్, దుబ్బ ప్రాంతానికి చెందిన బి. ప్రవీణ్, గంగ స్థానికు చెందిన రామ్ రెడ్డి, నాగారంకు చెందిన గోలి కార్ దినేష్ అనే వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

# తపస్ బలపరచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీని గెలిపించాలి

**ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా బాధ్యులు కృష్ణవేణి, బద్రీనాథ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తపస్ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్ లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు తపస్ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశంలో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరళి కృష్ణ వేణి, భట్టు బద్రినాథ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి, కీర్తి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు భారికేడ్ల అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే భారికేడ్లేను ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని ట్రాఫిక్ పోలీసులకు 50 భారికేడ్లను అందజేశారు. మెడికవర్ ఔట్ పేషంట్ ప్రాంగణములో ఆసుపత్రి యాజమాన్యం తరపున ఆసుపత్రి హెడ్ స్వామి ట్రాఫిక్ ఏసిపి నారాయణకు అందజేశారు. ట్రాఫిక్ సిఐ ప్రసాద్,ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బిసిటియు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి సునితా కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా జడ్జి సునీత కుంచాల చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా కోర్టు భవనం లోని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తన చాంబర్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవీడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ సునీత కుంచాల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు అందరికీ సానిటరీ నాప్కిన్స్ అందేలా చూడాలన్నారు. తనవంతు బాధ్యతగా 4 పాఠశాలలో అందిస్తానని మిగతా దాతలు కూడా స్పందించాలని కోరారు. అనంతరం బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కుంచాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్షి రాఘవాపురం గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి నర్సయ్య, గౌరవ సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షుడు గంగోనె సంజీవ్, రఘువీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తాం.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్





ప్రతి పేదవాడి సొంటింటి కల నెరవేరుస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా రెంజల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి చేసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతు వేదిక బూత్, ఇందిరమ్మ సమితి సమావేశం అనంతరం, దండిగుట్టలో జీపీ భవనం ప్రారంభోత్సవాలలో ఆయన పాల్గొన్నారు.. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఇందులో గ్రామాల వారిగా ఎంత ఇండ్లు కట్టుకోవచ్చో అధికారులు లెక్కలు తెలుస్తారన్నారు. అర్హులైన పేద వాడికి సొంటివంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా భూమి లేని వారికి భూమి ఇచ్చిందని,పేదల సొంటివంటి కలను సైతం నెరవేర్చిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమ అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకెళ్తున్నారన్నారు. పేద ప్రజల సొంటింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. గుడిసెలు ఉండే నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనర్హులకు ఇండ్లను కేటాయిస్తే చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆయన వెంట ఆయా శాఖల అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నిర్మాణం పనులు నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి

**కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

**నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో నిర్మిస్తున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన నిర్మాణం పనులను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తేవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్తా సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు.నగరంలోని అభివృద్ధి కార్య క్రమాల్లో భాగంగా ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్, 36వ డివిజన్ చత్రపతి హనుమాన్ మందిర్ వద్ద, 37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘం వద్ద, 43వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ దండు నీతు కిరణ్ తో కలిసి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14వ ఫైనాన్స్ ధ్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతలో ఎటు వంటి జాప్యం లేకుండా త్వరత గతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావాలని కాంట్రాక్టర్లను, అది ,కారులను ఆదేశించారు.నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 35వ డివిజన్ ఎర్రం సుధీర్, 36వ డివిజన్ మాస్టర్ శంకర్, 37వ డివిజన్ ఉమా రాణి, ముత్యాలు, 43వ డివిజన్ గోపిడి స్రవంతి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ను కలిసిన అరవింద్ ధర్మపురి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ను నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నిర్మల సీతారామన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఇందులో భాగంగా పార్లమెంటు నియోజక వర్గంలో ఇటీవలి పరిణామాలను వివరించారు.నూతనంగా ప్రారంభించబడిన జాతీయ పసుపు బోర్డు పట్ల రాష్ట్రంలో జరుగుతున్న ఆనందోత్సాహాలను మంత్రికి వివరించారు.

# నేరడలో సీసీ రోడ్డు శంకుస్థాపన.

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



పల్లెలన్నీ సీసీ రోడ్లతో తీర్చిదిద్ది సుందర వదనంగా తయారు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గని మోడల్ నియోజవర్గంగా తయారు చేయాలని గ్రామాలను సుందరంగా తయారవ్వ డానికి లక్షల్లో నిధులు మంజూరు చేస్తున్నారని గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు అన్నారు .శు క్రవారం మండల పరిధిలో నేరడ గ్రామంలో అన్నపురెడ్డి పుల్లయ్య ఇంటి నుంచి షేక్ నాగుల్ మీరా ఇంటి వరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నుంచి 5 లక్షలతో మంజూరు చేసిన సిసి రోడ్డు శంకుస్థాపన చేసి పని ప్రారంభించారు. కార్యక్రమంలో షేక్ దస్తగిరి, మట్టా రవి , మట్ట సాగర్, అన్నపురెడ్డి పుల్లయ్య, పొట్లపల్లి కోటయ్య, దెయ్యాల సాయి, నాగుల్ మీరా ,సొందు, మేడ శంకర్రావు ,మట్ట వేణు తదితరులు పాల్గొన్నారు.

# 21న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రూ.18వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలనీ డిమాండ్
- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 21న ఆశ వర్కర్ల సమస్యలపై జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏవో కు ఆశ వర్కర్ల సమస్యలపై జరిగే జనవరి 21న మహాపాదయాత్ర గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చి ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదన్నారు.ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు మరియు జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు,మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారన్నారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదన్నారు. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం జనవరి 21న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు మహాపాదయాత్ర నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఈ పాదయాత్రను ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య, రేణుక, గంగామణి, లలిత పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలివెళ్లిన కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం మరియు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ను కలవడానికి కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ను కలవనున్నామన్నారు. కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల వేతనాల పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిపి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.హైదరాబాద్ వెళ్ళిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హేమలత, సుమలత నాయకులు శశికళ, సునీత, బబిత, శైలజ, సబిత, సువర్ణ, సుమలత, నవ్య, సువీనా, సుజాత, పద్మ, సంధ్య, సువర్ణ, విమల, నిర్మల, లక్ష్మి, శిరీష తదితరులు ఉన్నారు.

# తుంగతుర్తి గ్రామపంచాయతీ ఆకస్మికంగా తనిఖీ

- శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ బిల్డింగ్
- గ్రామపంచాయతీ బిల్డింగ్ కు 20 లక్షల శాంక్షన్
- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



టైమ్స్ ఆఫ్ వార్తా సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ పురాతనమైనది శిధిలావస్థలో ఉండడంతో దానిని పరిశీలించి నూతన భవనం కట్టడానికి 20 లక్షలు బిల్డింగును సాంక్షన్ చేయించిడం జరిగింద న్నారు. గ్రామ పంచాయతీలో నిధులు ఆవకతోకలుగా ఉన్నాయని గ్రామ ప్రజలు చెప్పడంతో బ్యాంకు ఎకౌంట్లో రెస్ట్ యువర్ ట్రెజరీలలో జమాలను తనిఖీ చేసి కలెక్టర్ తో జిల్లా అధికారులతో తెలియపరచి.ఈ గ్రామ పంచాయతీలోని నిధులను ఒకసారి పరి శీలించాలని వారు చేసిన ఖర్చులు జమలు వసూలు మిగతాది బ్యాంకు ఎకౌంట్లో ఎన్ని డబ్బులు మిగిలా యని అడగడంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ వాటిని కొన్నింటిని చూయించి ఇంకా కొన్ని బ్యాంకు బుక్కులు వేరే దగ్గర ఉన్నాయని తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.నీవు అధికారుల లెక్కలు చూయించడం లేదని సరిగా నిధులను చూయించడం లేదని చురుకలు వేసి జిల్లా అధికారులకు తెలియపరిచారు.తక్షణమే తుంగతుర్తి గ్రామ పంచాయతీలో నిధులను ఎంక్వయిరీ చేయాలని ఇతనిపై చర్యలు తీసుకొవాలని సూచించారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**నగర మేయర్ దండు నీతూ కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులలో నిర్మిస్తున్న నిర్మానాలను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు.నగరంలోని 4 డివిజన్ లలో సుమారు 40 లక్షల నిధులతో అభివృద్ధి పనులను నగర ఎమ్మెల్యేతో కలిసి ప్రారం భించారు.35వ డివిజన్ జైన్ మందిర్ ముందర చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను, డివిజన్ 36 ఛత్రపతి హనుమాన్ ఆలయం వద్ద చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను,37లో అంబేద్కర్ కాలనిలో చేపట్టే సీసీ రోడ్డు పనులను,డివిజన్ 43లో హమాలీవాడి దర్గా ప్రాంతంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు.స్థానిక కార్పొరేటర్లు ఎర్రం సుధీర్,మాస్టర్ శంకర్,కాంపల్లి ఉమారాణి, స్రవంతి రెడ్డి,మున్సిపల్ ఇంజనీర్లు సుదర్శన్ రెడ్డి,పావని,ఇతర అధికారులు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# వెలుగుపల్లి శివాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామ శివాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. వెలుగుపల్లి గ్రామ శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి దేవాలయ కమిటీ, శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి సేవా సమితి వ్యవస్థాపక సభ్యుల సమక్షంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు , కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.... ఈ నూతన క్యాలెండర్ లో వెలుగుపల్లి గ్రామ ముఖద్వారం, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రయాణికుల ప్రాంగణం, వెలుగు పల్లి బొడ్రాయి, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల , సరస్వతి దేవి విగ్రహం, రుద్రమ్మ చెరువు, రుద్రమ్మ గుట్ట, మల్లన్న దేవాలయం లను ఈ క్యాలెండర్ లో ప్రత్యేక ఆకర్షణగా ముద్రించడం జరిగిందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఈ దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ కమిటీ దేవాలయ అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడి సహకరిస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ అధ్యక్షులు పాటి రామచంద్ర రడ్డి, కార్యదర్శి గోరంట్ల రాములు, కార్యవర్గ సభ్యులు, శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి సేవ సమితి వ్యవస్థాపక సభ్యులు ఈగ దయాకర్, పాటిహలింగారెడ్డి, ఏనుగే మల్లారెడ్డి , పాటి నారాయణరెడ్డి , వాసం అభిలాష్, మల్లె పాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిరుపేదలను నిర్లక్ష్యం చేసింది..





**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి నిర్లక్ష్యం చేసి బ్రష్టు పట్టించ్చిందని అలాంటి అపవాదు రాకుండా కృషి చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... పేదోడి కల నెరవేర్చందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీనికి గాను ప్రతీ నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కంకణం కట్టుకొందని అన్నారు. 400స్క్వేర్ ఫీట్లలో కట్టుకొనే వారికీ రూ.5 లక్షలు మంజూరు చేస్తామ న్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు.ఎవరైతే పేదలు గుడిసెలు వేసుకొని ఉన్నారో అధికారులు గుర్తించి అలాంటి వారికీ మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ విషయంలో అధికారులు ఎలాంటి తప్పులకు పాల్పడ్డా నిర్దాక్షణ్యంగా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.ఉపాధిహామీ విషయంలో అటు కూలీలు, ఇటు అధికారులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, సొసైటీ చైర్మెన్లు సత్యనారాయణ, పోల మల్కారెడ్డి, మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ రజిత యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బంజా కామప్ప,ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ అనూష, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, అమనుల్లా, నీరడి రవికుమార్, బుడ్డ పోశెట్టి, ఎజాజ్, కృష్ణ, శాఖల అధికారులు, నాయకులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/18/2025 6:36 AM Page 5





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
18-01-2025



## 31 నుంచి పార్లమెంట్

**రెండు సెషన్లుగా సాగనున్న బడ్జెట్ సమావేశాలు**

**ఫిబ్రవరి 13వరకు తొలివిడత 31న ఉభయ**

**1న బడ్జెట్ సమర్పణ మార్చి 10 నుంచి ఏప్రిల్**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి భాగం ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఎనిమిదవ బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రతిపాదించనున్నారు. సంప్రదాయానుసారం, పార్లమెంట్ బడ్జెట్ సెషన్ 31న లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో మొదలవుతుంది. ఆ తరువాత ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు ప్రభుత్వం సమర్పిస్తుంది. విరామానంతరం సెషన్ రెండవ భాగం మార్చి రెండవ వారంలో మొదలై ఏప్రిల్ మొదటి వారం వరకు జరుగుతుంది. తాత్కాలిక షెడ్యూల్ ప్రకారం అది మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతుంది. సెషన్ ప్రథమార్ధంలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభల్లో చర్చ, ప్రధాని సమాధానం ఉంటాయి.

# ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్, రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలన్నారు. అనంతరం రవాణా శాఖ అధికారులు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, డి టి ఓ జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయి చరణ్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన ప్రతినిధి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకరికి ఏడాది జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆలయంలో చోరీ చేసిన ఘటనలో ఒకరికి కోర్టు అధికారులు జైలు శిక్ష విధించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ గ్రామంలోని గంగమ్మ గుడిలో 3.7.2024లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈచోరీలో ఆలయం హుండీలోని నగదుతో పాటు కొంత బంగారం వెండిని దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో ఆలయ చైర్మన్ గంగారం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్నారు. శుక్రవారం బోధన్ కోర్టులో ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ కు చెందిన నిందితుడు రాములును హాజరు పరిచారు. విచారణ అనంతరం జడ్జి సాయిశివ నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు.

## ఘనంగా శ్రీరామ మాలాధారణ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల గ్రామంలోనీ రామాలయంలో శుక్రవారం ఘనంగా శ్రీరామ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి ఆమంచి అనంతరామ శర్మ కరివిరాల గ్రామానికి చెందిన మాలధారణ స్వాములకు మాలలు వేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వాస్తు వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ మాలాధారణ 23 రోజులు ఎంతో నిష్టగా మాలాధారణ స్వాములు పూజలు చేస్తారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు తడకమళ్ళ సుధాకర్ మృతి

**భౌతికాయానికి పూలమాల అర్పించిన ఎమ్మెల్యే మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వృత్తిపరంగా తాపీ మేస్త్రి,పనిచేస్తుండగా సజ్జ గోడ మీది నుండి కిందపడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో తలకు సర్జరీ ఐయ్యి గత రెండు నెలలుగా చికిత్స పొందుతూ తడకమళ్ల సుధాకర్ మృతి చెందారు. వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి రూ.5000లు ఆర్థిక సాయం చేసి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన, తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట గొప్ప వరం..



**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధిదారులు లబ్ది పొందుతున్నారని, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎంరిలీఫ్ ఫండ్ పేదల పాలిట గొప్ప వరం. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2,00,000ల చెక్కును,లబ్ది దారుడు రిజవనా సుల్తానా ( మహమ్మద్ అబ్దుల్ వాహెద్) కు చెక్కును అందజేశారు.

## 25 వసంతాల తర్వాత ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

- ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకుందాం నేస్తమా
- ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం... ఉపాధ్యాయులు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 -1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. సిద్దిపేట్ జిల్లా, నంగునూరు మండలం, నర్మెట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. నర్మెట హై స్కూల్ లో చదువుకున్న రోజులని, గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమతమ మనసులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన చిలిపి అల్లర్లు, ఆడిన ఆటలు, పాడిన పాటలు, ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నామ న్న భావన కలుగుతుందన్నారు. మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నామని అన్నారు. విద్యార్థి, విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లలు గా మాదిరిగా మారి ఆటపాటలతో, పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించి సంతోషంగా గడిపారు. అనంతరం ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాభ్యాసం, నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు.

## జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో క్లీన్ కార్యక్రమం రెండవ విడత విజయవంతం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్, (జేఎన్‌టీయూహెచ్) క్యాంపస్ క్లీన్ కార్యక్రమాన్ని ప్రాముఖ్యంతో నిర్వహిస్తోంది. ఈ నెల రెండవ విడత కార్యక్రమాన్ని బాలుర వసతి గృహంలో విజయవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యం నిలబెట్టుకోవాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా క్రమశిక్షణతో జీవించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో దోహదపడతాయి. అలాగే, విద్యార్థుల మధ్య సహకార భావాన్ని, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తాయి. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నాకు తెలియజేయండి. వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంచడంపై విశ్వవిద్యాలయం దృష్టి సారించినట్లు అధికారులు తెలియజేశారు. జేఎన్‌టీయూహెచ్ భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు స్వరూప గౌడ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జి బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు , స్వరూప గౌడ్ పుట్టినరోజును కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ , మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ పేర్కొన్నారు శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కర్కే పెంటయ్య , కుక్కల రమేష్, యుగేందర్, నరేందర్ , నాగార్జున, సునీల్ యాదవ్, రాజేందర్, అస్లాం, తదితర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు..

## పోచారం సావిత్రమ్మ ప్రధమ వర్ధంతి..

**నివాళులు అర్పించిన పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు పోచారం శివరాజ్ గౌడ్ అమ్మ పోచారం సావిత్రమ్మ, ప్రధమ వర్ధంతి సందర్భంగా శేరిలిం గంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, కొండారెడ్డి, ఉమేష్, విష్ణువర్ధన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, విఠల్ గౌడ్, హరి ప్రసాద్, సౌందర్య, అమృత, ఉమామల్లిక, లావణ్య, లక్ష్మీ, రాజేశ్వరి, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికులకు వేతనం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

**రవిసింగ్ కు కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు ప్రవీణ్, మున్నా..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, మున్నా, ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర పని చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల, పని మానివేశారు. రెండు నెలల నుండి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది... మొత్తం "జూన్, జూలై," రెండు నెలల వేతనం 60,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాషను ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి.భాష తో పలుమార్లు చర్చించి కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం, 60,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# రైతులు ఆయిల్ పామ్ పంటల సాగుకు ముందుకురావాలి

**జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి**




**వర్దన్నపేట,17జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:** రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగుచేసుకోవడానికి ముందుకు రావాలని, ఉద్యానశాఖ ద్వారా 90 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా బలపడవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి సూచించారు. శుక్రవారం వర్దన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఉద్యాన శాఖ వరంగల్ జిల్లా, రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో వంగాల గోపాల్ రెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో పరాగ సంపర్కానికి సంబంధించిన వీవిల్స్ విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి, రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ్, ఉద్యాన టెక్నికల్ అధికారి రాకేష్, ఆయిల్ పామ్ క్షేత్ర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ సతీష్ నారాయణన్ మాట్లాడుతూ కొత్తగా నాటుకునే రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా ఆయిల్ పామ్ వేసుకోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు





**ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనం స్వాధీనం**

**వర్దన్నపేట,17జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని వర్ధన్నపేట మండలంలోని నీలగిరి స్వామితండ, డీసీ తండ, రాయపర్తి మండలం మైలారం, పానిష్ తండ గ్రామ పరిసరాలలో వర్ధన్నపేట అధికారులు సిబ్బంది, వరంగల్ జిల్లా టాస్క్ ఫోర్స్ వరంగల్ అధికారి, సిబ్బంది కలసి సంయుక్తంగా నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 22 లీటర్ల నాటు సారాయి, 160 కిలోల షుగర్, ఒక మొబైల్ స్వాధీన పరచుకుని 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్ ఇన్స్పెక్టర్ రమేశ్ చందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుళ్లు రమేశ్ బాబు, అనిల్ కుమార్, ఎండీ ఇర్ఫాన్, పరశురాం, జగదీష్, సంతోష్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**ఐనవోలు,17జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. హుండీ ఆదాయం 16 అక్టోబర్ 2024 నుండి 16 జనవరి 2025 వరకు 91 రోజులకు గాను రూ.31,59,335/- వచ్చిందని, వివిధ అర్జీత సేవల టిక్కెట్ల ద్వారా రూ.1,48,67,173/- ఆదాయం సమకూరిందన్నారు. మొత్తం రూ. 1,80,26,508/- ఆదాయం రాగా గత సంవత్సరం 1,64,85,603/- (టిక్కెట్స్,హుండీ ద్వారా) ఈ సంవత్సరం సుమారు రూ.15,40,895/- పెరిగినట్లు తెలిపారు. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి, బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగిందన్నారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి.రమేష్, రాజుకుమార్, ఐనవోలు మండల ఆర్ఐఆర్.రాణి, అర్చక సిబ్బంది, ఓగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

# వర్దన్నపేట బిడ్డ దీప్తి జీవంజికి అర్జున అవార్డు దక్కడం సంతోషకరం

**అభినందనలు తెలిపిన వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్దన్నపేట,17జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
వర్దన్నపేట నియోజకవర్గానికి చెందిన ఆడబిడ్డ దీప్తి జీవంజికి అర్జున అవార్డు దక్కడం సంతోషకరమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజికి వర్దన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవించడం జరుగుతుందన్నారు. అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన క్రీడా పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

- లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణతో ఆడదూడలే జన్మిస్తాయి
- పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్

**ఐనవోలు,17జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని వర్ధన్నపేట మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే ఆడ దూడలు మాత్రమే పుడుతాయని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 56 పశువులు రాగా 26 ఎదకు రాని, 22 దూడలకు నట్టల నివారణ మందులు, 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు. గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏ వినయ్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు, గోపాల మిత్రులు గూబ బిక్షపతి, మల్లెపాక సంపత్, సూదగోని గోపాల్, మైదం రజిత, పశువైద్య సిబ్బంది రవి, ప్రభాకర్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# స్పెయిన్‌కు వెళుతున్న పడవ మునక.. 40 మంది పాకిస్థానీలు మృతి



స్పెయిన్‌కు వెళ్లాలనుకున్న 86 మంది వలసదారుల పడవ మొరాకో వద్ద బోల్తా కొట్టిందని అధికారులు తెలిపారు. వారిలో 50 మంది వలసదారులు మునిగిపోయి ఉంటారని వలసదారుల హక్కుల గ్రూప్ 'వాకింగ్ బార్డర్స్' గురువారం తెలిపింది. కాగా మొరాకో అధికారులు 36 మందిని కాపాడారు. 66 మంది పాకిస్థానీలతో మొత్తం 86 మంది వలసదారులున్న ఆ పడవ మౌరిటానియాకు జనవరి 2న బయలుదేరింది. కాపాడిన వారిలో 44 మంది పాకిస్థాన్‌కు చెందిన వారేనని 'వాకింగ్ బార్డర్స్' సిఈవో హెలెన మలేనో 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. కాగా పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తమ మొరాకో రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉన్నట్లు గురువారం తెలిపింది. 'రబత్(మొరాకో)లోని మా పాకిస్థాన్ రాయబార కార్యాలయం ఆ పడవ 80 మంది ప్రయాణికులతో వెళ్లిందని, వారిలో చాలా మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఆ పడవ మౌరిటానియాకు వెళుతుండగా మొరాకో ఓడరేవు దఖ్లా వద్ద బోల్తా కొట్టిందని, ప్రాణాలతో బయటపడిన వారిలో కూడా పాకిస్థానీలే అధికంగా ఉన్నారని తెలిపింది' అని పేర్కొంది. బాధితులైన పాకిస్థానీలకు వీలైనంత సాయం అందించమని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాఖ్ దర్ ప్రభుత్వ సంస్థలకు ఆదేశించారు. కాగా అక్రమ వలసలను అరికట్టే చర్యలు చేపట్టాలని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉదంతంపై ప్రధాని షెహబాజ్ షరీఫ్ నివేదిక కోరారు. యూరోప్‌కు అక్రమంగా వలస వెళ్లే ప్రయత్నంలో వందలాది మంది పాకిస్థానీ వలసదారులు ప్రతి సంవత్సరం మృత్యువు పాలవుతున్నారు.

# అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామపంచాయతీ కార్మికుడు గరిగేంట్ల శ్రీనివాస్(40)అనే కార్మికుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మరణించాడు. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం...మంగల్పహాడ్ గ్రామానికి చెందిన గరిగేం ట్ల శ్రీనివాస్ స్థానిక గ్రామ పంచాయతీలో ఎలక్ట్రీ షియన్ గా విధులు నిర్వహించిన ఆయన పారిశుధ్య ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.గతకొంత కాలంగా శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయనకు క్యాన్సర్ లివర్,కిడ్నీవంటి వ్యాధులతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాడని స్థానికులు తెలిపారు.ఆరోగ్య సమస్య తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.ఆరోగ్య పరిస్థితి సీరియస్ కావడం వల్ల మెరుగైన చికిత్స కోసం వైద్యులు గాంధి ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు.వారం రోజులుగా నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందిన శ్రీనివాస్ మృతి చెందాడని తెలిపారు.ఆయన క్యాన్సర్ వ్యాధితోనే మరణించి ఉంటాడా అని గ్రామస్తులు తెలిపారు.గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు గ్రామస్తులు తలఇంతా విరాళాలు సేకరించాలని నిర్ణయించారు.సుమారు 60 వేల రూపాయలు పోగుచేసి మృతుడి కుటుంబానికి అందించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.మృతుడు శ్రీనివాస్ కు భార్య,కూతురు కొడుకు ఉన్నట్లు తెలిపారు.మృతుడు కుటుంబానికి తమాకు తోచినంత ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వారి పోన్ పే, నెంబర్ 9959908687- కు 9398562616 లకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కొనసాగుతున్న రైతు భరోసా సర్వే ప్రక్రియ

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది.ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమచేయాలని ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. గురువారం నుంచి 20వ తేదీ వరకు వ్యవసాయ భూములను గుర్తించేందుకు రెవెన్యూ, వ్యవసాయాధికారులతో కూడిన బృందాలు సాగుకు యోగ్యంగా లేని భూములు,కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న భూముల య్నెక్క వివరాలను శుక్రవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి హనుమంతరావు, సర్వేయర్ సత్యనారాయణ రెవిన్యూ సిబ్బందితో కలిసి భూములను గుర్తించడం జరిగింది.వాటిని రైతు భరోసా సాయాన్ని పొందే జాబితా నుంచి తొలగించేందుకు ఉన్నతాధికారులకు పంపనట్లు తెలిపారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని గోవిందాపురం(ఏ)గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బీటీ రోడ్ నిర్మాణ పనులు శుక్రవారంతో పూర్తి అవడం జరిగింది.గోవిందాపురం ఏ గ్రామం నుంచి ఆంధ్ర ప్రాంత సరిహద్దు ఐనా కేఎర్రావు బిటి రోడ్డు వరకు పూర్తయిన రోడ్డు నిర్మాణ పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు భాగం పాపారావు మండల నాయ కులు భాగం నాగేశ్వరరావు పంచాయతీరాజ్ అధికారులు డిఈ కోటేశ్వర రావు, ఏఈ నవీన్‌లు పరిశీలించారు. పనులు త్వరితగర్తన పూర్తి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగం నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏడు కోట్ల రూపాయల నిధులు గోవిందాపురం ఏ గ్రామానికి కేటాయించి రోడ్డు మార్గాలను త్వరితగతిన పూర్తి చేయడం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టికి గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# రైతు భరోసా రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని చిన్న బీరవల్లి, జానకిపురం గ్రామాలలో జరుగుతున్నటువంటి రైతు భరోసా, రేషన్ కార్డుల అర్హుల సర్వేను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి ఎంపీడీవో ఆర్ రమాదేవి, సర్వే జరుగుతున్న తీరును పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకొని వారికి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
18-01-2025


## బోల్డ్ కన్నన్‌గా అలరిస్తున్న ఏస్




'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఏస్' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో 'ఏస్' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇచ్చింది. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది, మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి 'బోల్డ్ కన్నన్'గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్ గా నడుస్తూ, హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది.

## 900 సిక్సర్ల క్లబ్ లో పోలార్డ్..




హైదరాబాద్: వెస్టిండీస్ మాజీ క్రికెటర్ కీరన్ పొలార్డ్ మరో క్రికెట్ మైలురాయిని సాధించాడు. టీ20 క్రికెట్ హిస్టరీలో 900 సిక్సర్లు బాదిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు ఆడుతున్న పొలార్డ్ డెసెర్ట్ వైపర్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో చెలరేగి ఆడాడు. 23 బంతులు ఎదుర్కొని 36 పరుగులు సాధించాడు. ఇందులో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో కలుపుకొని టీ20 క్రికెట్‌లో అతడి సిక్సర్ల సంఖ్య 900 దాటింది. దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో లూకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి 900వ సిక్సర్‌ను సాధించాడు


## 6 హామీల్లో అర గ్యారెంటీనే అమలు



(మొదటి పేజీ తరువాయి)..

మేం నిలదీస్తుంటే దసరా, దీపావళి అని దాటవేశారు. ఇప్పుడు జనవరి 26 అని చెబుతున్నారు. ఇకనైనా ఇస్తారా? ఈ దీక్ష ఆరంభం మాత్రమే. కాంగ్రెస్ హామీలను అమలు చేయకుంటే వెంటాడుతూనే ఉంటాం. ప్రశ్నిస్తే రేవంత్ సర్కార్ కేసులు పెడుతోంది. ఎన్ని కేసులైనా భయపడేదే లేదు" అని అన్నా రు. ఒక్కో రైతుకు ప్రభుత్వం రూ.17,500, రాష్ట్రంలోని 1.67 కోట్ల మంది మహిళలకు రూ.30 వేలు బాకీ పడిందని.. స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వస్తే ముందు ఈ డబ్బులను చెల్లించి ఓట్లు అడగండి అని డిమాండ్ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఈ స్మార్ట్ ఫోన్స్‌లో యోనో సేవలు బంద్




హైదరాబాద్: ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన యూజర్లను అలర్ట్ చేసింది. యూజర్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఆండ్రాయిడ్ 11, అంత కంటే తక్కువ వెర్షన్ మొబైల్స్‌లో యోనో సేవల్ని నిలిపి వేయనుంది. ఈ మేరకు పాత వెర్షన్ వాడుతున్న స్టేట్ బ్యాంక్ కస్టమర్లకు సందేశాలు పంపుతోంది. యూజర్ల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి 28 లోపు పాత వెర్షన్ ఫోన్లు వాడుతుంటే వారు ఆండ్రాయిడ్ 12 అంత కంటే కొత్త వెర్షన్‌కు అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది. లేకపోతే యోనో సేవలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది.

# 'వీరమల్లు మాట చెప్తే వినాలి'..



పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్'. నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. 'వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం, వాటి నుండి వచ్చే జ్ఞానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. మార్చి 28న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో 'మాట వినాలి', తమిళంలో 'కెక్కనుం గురువే', మలయాళంలో 'కేల్కనం గురువే', కన్నడలో 'మాతు కేలయ్యా', హిందీలో 'బాత్ నిరాలి'గా విడుదల చేశారు. కీరవాణి అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజరు, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు.

## ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవినీతి: అరవింద్ కేజ్రీవాల్



హైదరాబాద్: కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ%ౌ % ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద కుంభకోణమన్నారు. ఇది నకిలీ స్కీమ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో ఒప్పందంపై సంతకం చేయాలని గత డిసెంబర్ 24న ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. దీనిని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం ఈరోజు ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయడానికి ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

## సబ్‌ప్లాన్ ప్రకారమే నిధులు ఖర్చు చేయాలి



హైదరాబాద్ : ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారమే సకాలంలో నిధులు ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా తనకు అందచేయాలని చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల ప్రకారం నిధులను పూర్తిగా వినియోగించాలని చెప్పారు. సబ్‌ప్లాన్ అమలు ద్వారా ఆయా వర్గాల్లో పెరిగిన ఆదాయం, ఆస్తుల వివరాల ప్రణాళికలు కూడా రూపొందించాలన్నారు. ఆయా పూర్తి వివరాలతో ఈనెల 23న జరిగే సమావేశానికి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. సబ్‌ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖలు, వచ్చే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు చేసిన ప్రణాళికలు ఏంటని ఆయన ప్రశ్నించారు. బడ్జెటేతర నిధులు ఖర్చు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు వివరాలను అందించాలని ఆదేశించారు.అంతకుముందు గడచిన 8 ఏండ్లలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను ఈ సందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై పలు సందేహాలను డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. ఇకపై సెస్ అధికారులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి, వారితో తరచూ సమావేశం కావాలని చెప్పారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకుని, అడవులను సంరక్షించడంతోపాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూసీ పునరుజ్జీవనం ద్వారా నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. దానికోసం మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు వంటివి ఆయా వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జలప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


## స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)..

సింగపూర్ ఐటీఈ స్ఫూర్తితో తెలంగాణలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. తన శిక్షకులకు ఐటీఈతో శిక్షణ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం ఐటీఈ ప్రతినిధులతో సమావేశమయ్యారు. వీరి సమక్షంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్న సింగపూర్ ఐటీఈ తమ పాఠ్యాంశాలను (కరికులమ్) తెలంగాణ రాష్ట్రంతో పంచుకోనుంది. ఇక్కడి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు కావాల్సిన సహకారం అందించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఇదో విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం వస్తుందా, రాదా.. అన్న ఆందోళనలో ఉండే యువతకు తాజా ఒప్పందం శుభవార్త అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు లభిస్తాయని పేర్కొన్నారు. ఐటీఈ ప్రతినిధులతో భేటీ అనంతరం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి సింగపూర్ ఐటీఈ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. పారిశ్రామిక రంగంలో సింగపూర్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని సీఎం రేవంత్ కొనియాడారు.

## మొబిలిటీ రంగంలో భారత్‌దే భవిత

(మొదటి పేజీ తరువాయి)..



ఇచ్చిందని, రూ. 2.25 లక్షల కోట్లకు పైగా విలువ చేసే అమ్మకాలకు, ఈ రంగంలో లక్షన్నర పైచిలుకు ప్రత్యక్ష ఉ ద్యోగాల సృష్టికి దోహదం చేసి ందని ఆయన వెల్లడించారు. గడచిన సంవత్స రం భారత మోటార్ వాహనాల పరిశ్రమ సు మారు 12 శాతం మేర వృద్ధి చెందిందని, ఎగుమతులు పెరిగాయని ప్రధాని తెలియజేశారు. భారత్‌లో ఏటా అమ్ముడవుతున్న కార్ల సంఖ్య అనేక దేశాల జనాభా కంటే అధికం అని చెప్పారు. ఏడాదిలో రమారమి రెండున్నర కోట్ల కార్ల విక్రయం భారత్‌లో నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌కు నిదర్శనమని మోడీ పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, మూడవ అతిపెద్ద ప్ర యాణికుల వాహనాల మార్కెట్ అని చెప్పారు. దేశంలోని అధిక యువ జనాభా, విస్తరిస్తున్న మధ్య తరగతి, శీఘ్ర పట్టణీకరణ, ఆధునిక మౌ లిక వసతుల అభివృద్ధి, 'భారత్‌లో తయారీ' ప థకం ద్వారా సరసమైన ధరలకు అందుబాటు లో వాహనాలు సహా పలు అంశాలు భారత్‌లో చలనశక్తి భవితకు మూలాధారం అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్‌లో మధ్య తరగతివారే ప్రధాన వినియోగదారులుగా ఉ న్నారని, గడచిన దశాబ్దంలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటకు వచ్చి వాహనాలు కొనుగోలు చేస్తు న్న నవ మధ్య తరగతివారుగా రూపొందారని చెప్పారు. గ్రీన్ టెక్నాలజీ ఇవిలు, హైడ్రోజన్ ఇంధనం, బయోఫ్యుయెల్స్‌పై దేశం దృష్టి కేంద్రీకరిస్తోందని ప్రధాని తెలిపారు. గత దశాబ్దంలో విద్యుత్ వాహనాల విక్రయం 640 రెట్లు పెరిగిందని తెలియజేశారు. పది ఏళ్ల క్రితం ఏటా 2600 విద్యుత్ వాహనాలు అమ్ముడవుతుండగా, 2024లో 16.8 లక్షలకు పైగా వాహనాల విక్రయం జరిగినట్లు తెలిపారు.